


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



బుధవారం 5 మార్చి 2025 5 పేజీలు




# అభ్యర్థుల్లో టెన్షన్... టెన్షన్...

## కొనసాగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్

- మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపు
- రెండో ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేనా..??
- త్రిముఖ పోరులో విజయం ఎవరిదో..







**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది.కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతు ఉంది. సోమవారం ప్రారంభమైన లెక్కింపు ప్రక్రియలో చెల్లుబాటు అయిన ఓట్లు,చెల్లుబాటు కానీ ఓట్లను విభజన చేసారు.అందులో పట్టభద్రుల నియోజకవర్గ స్థానానికి పోస్టల్ బ్యాలెట్ తో కలిపి మొత్తం పోలైన ఓట్లు సుమారుగా 2,52,100 ఓట్లు పోలయినాయి.అందులో సుమారుగా 2,24,000 ఓట్లు చెల్లుబాటు అయినాయి. 28,000 ఓట్లు చెల్లుబాటు కాలేదు.చెల్లుబాటు కానీ ఓట్లను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.మంగళవారం మొదటి ప్రాధాన్యత ఓటును లెక్కిస్తున్నారు.11 రౌండ్లలో 21 టేబుల్ లో లెక్కింపు కొనసాగుతుంది.బీజేపి అభ్యర్థి అంజిరెడ్డి,కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి,బీఎస్పీ పార్టీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మధ్య త్రిముఖ పోరు నడుస్తుంది.స్వల్ప ఓట్ల తేడాతో ముగ్గురి మధ్య పోటీ తీవ్రంగా ఉంది.మొదటి ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేలా లేదు..బుధవారం జరిగే రెండవ ప్రాధాన్యత ఓటుతో ఫలితం తెలిసేలా ఉంది.దీనితో అభ్యర్థులు టెన్షన్ టెన్షన్ తో ఫలితాలపై ఎదురు చూస్తున్నారు.



## పోచంపాడ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్,

# పీ.హెచ్.సీలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య మెండోరా**

మెండోరా మండలం పోచంపాడ్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా సాంఘిక సంక్షేమ పాఠశాలలో కిచెన్ కం డైనింగ్ హాల్, స్టోర్ రూం డార్మెటరీలను సందర్శించి బియ్యం, కూరగాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. సరుకుల స్టాక్ రిజిష్టర్ తనిఖీ చేశారు. చుట్టూరా ప్రహరీ గోడతో కూడిన సువిశాలమైన పాఠశాల ఆవరణను గమనించిన కలెక్టర్, ప్లే గ్రౌండ్ గురించి



ఆరా తీశారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ల్యాబ్ గదుల నిర్మాణాలను పూర్తి చేయించేందుకు తక్షణమే ప్రతిపాదనలు పంపాలని నిర్వాహకులను ఆదేశించారు. కిచెన్ లో నిరుపయోగంగా ఉన్న స్టీమ్ యూనిట్ ను వినియోగంలోకి తేవాలని, 500 పైచిలుకు మంది విద్యార్థినులు కొనసాగుతున్నందున అన్నం, ఇతర ఆహార పదార్థాలు శుచి, శుభ్రతతో చక్కగా వండడానికి ఇది ఉపకరిస్తుందని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ పోచంపాడ్ ఆసుపత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి, రోగులకు (మిగతా 2లో)



## కొమురయ్య గెలుపు

# కాంగ్రెస్‌కు చెంప పెట్టు

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం (TPUS ) ఆధ్వర్యంలో ప్రగతి నగర్ పాటిదార్ భావన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ వందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఉపాధ్యాయ సమస్యల పట్ల శాసనస మండలిలో ప్రశ్నించే గొంతుకగా మొదటి ప్రాధాన్యతతో కొమురయ్య ని గెలిపించిన ఘనత ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి దక్కుతుందన్నారు. మేధావులైన ఉపాధ్యాయులు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు, హామీలు తుంగలో తొక్కి మాటలతో పూట గడుపుతున్న రేవంత్ సర్కార్ కు తగిన గుణపాఠం జరిగిందన్నారు. ఈ ఎమ్మెల్సి ఎన్నికల గెలుపే రేపు తెలంగాణలో బిజెపి ప్రభుత్వం (మిగతా 2లో)



# కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్

## - శాంతి భద్రతల పరిరక్షణ లో భాగముగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మతఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం. మన తెలంగాణ రాష్ట్రంలో హాకింపేట్ సికింద్రాబాదు నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు రావడం జరిగింది. జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ ఆదేశానుసారం కామారెడ్డి



ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్, డైలీ మార్కెట్, సుభాష్ రోడ్, పాన్ చౌరస్తా బడా మసీద్, నిజం సాగర్ చౌరస్తా, కొత్త బస్టాండ్, రైల్వే గేట్ బతుకమ్మ కుంట, పాత బస్టాండ్ మరియు తదితర ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ మేడం గారు మాట్లాడుతూలి ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల, సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నరహిస్తున్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి యాకూబ్ రెడ్డి, కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐలు సంతోష్ కుమార్, కృష్ణ, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ టిపి బగేల్, ఇన్స్పెక్టర్లు హరిబాబు, మల్లేశ్వరరావు, ఆర్ఎఎఫ్ సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది 145 మంది ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

## కొమరయ్య విజయంతో కాషాయ శ్రేణుల సంబరాలు...

**సూర్య- నవీపేట్**



తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో టీచర్ ఎమ్మెల్సీ గా బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమరయ్య విజయం సాధించడంతో. మండల కేంద్రంలో గల ప్రధాన చౌరస్తాలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసి గెలిపించిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగ పడుతుందని, బిజెపి 317 జీవోపై అలుపెరుగని ఉద్యమం చేయడం వల్లే మేధావి వర్గం భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలిచిందన్నారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తు ఒదనదానికి ఈ ఫలితాలే నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు రాజేందర్ గౌడ్, బందెల ఆనంద్, రామకృష్ణ, మాజీ ఎంపిటిసి మైసరాద, సీనియర్ నాయకులు వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, భోజన్న, భూషణ్, గంగోని రాము, బునది ప్రవీణ్, బండి రమేష్, గోపాల్, గంగాధర్, వీరేందర్, సందీప్, సంతోష్, సాయినాథ్, రవి పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

### - మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్..

**సూర్య- బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో మంగళవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు తాగునీటి సమస్యపై మండల పరిషత్ అధికారి భాను ప్రకాష్ తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం మరియు ఉపాధి హామీలో కూలీలకు వడదెబ్బ తగలకుండా తగు ఏర్పాట్లు చేయాలని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల మార్క్ ఔట్ మరియు లైబ్రరీ సెస్సు చెల్లింపు అయ్యే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మెహబూబ్, పంచాయతీ కార్యదర్శులు గంగారం, ప్రవీణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆటో డ్రైవర్ మృతి

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన కమ్మరి ప్రవీణ్ 27 అనే యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్సైఓ అధికారి తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గ్రామంలో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగించే వాడని ప్రవీణ్ తల్లిదండ్రులు గత కొన్ని రోజుల క్రితం మరణించారు.ఒక్కడే ఉంటూ పెళ్లి కావట్లేదని బాధపడుతు ఉండేవాడని జీవితంపై విరక్తి చెంది మృతి చెందాడని అన్నారు. మృతుని అక్క వద్ద మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవలిక కంటి పరీక్షలు చేశారు. మోతి బిందు ఉన్న వారిని గుర్తించి శాస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లైన్స్ ఆసుపత్రికి తరలించారు. లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, బాల్కొండ అధ్యక్షుడు దినేష్ పటేల్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పురుషోత్తం పాల్గొన్నారు.

## ఘనంగా లైన్మెన్ దినోత్సవాల్లో పాల్గొన్న డి ఈ,ఎ ఈ

### - పలువురిని అభినందించారు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఘనంగా లైన్మెన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న లైన్మెన్ ల సేవలు అభినందనీయమని వారు కొనియాడారు . అనంతరం విద్యుత్ కార్మికులను అభినందించారు.ఆయా గ్రామాలకు సంబంధించిన లైన్మెన్లను సిబ్బందిని అభినందించారు. ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో సహకరిస్తూ ఉండాలన్నారు. లైన్మెన్ వృత్తి కఠినమైందని గ్రామాల్లో ప్రజలకు సహకరిస్తూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ గంగాధర్, ఎస్ బి ఈ అశోక్, ఎల్ ఐ నగేష్, ఎల్ ఎం లింగం, శివ కుమార్, శశిధర్, గణేష్, ఏ ఏల్ ఎం మోత్య నాయక్, విక్రమ్, అహ్మద్, సీ ఏల్ నరేష్ లతో పాటు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో బిజెపి నాయకులు సంబరాలు

**సూర్య,లింగంపేట్**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఘన విజయం సాధించడం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం దిశగా దూసుకుపోతున్న కారణంగా లింగంపేట్ బిజెపి నాయకులు మంగళవారం అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ మాట్లాడుతూ బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఘనవిజ యాన్ని ఇచ్చినటువంటి మేధావులు ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి రౌండ్ రౌండ్ కు ముందంజలో ఉండడం బిజెపి విజయానికి సూచకగా కనిపిస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తుందని మేధావులు బిజెపి పెట్టడం గొప్ప విషయం అన్నారు. ప్రజలలో మోడీ పై అభిమానం పెరగడం రాన్న కాలంలో తెలంగాణ వ్యాప్తంగా బిజెపి అధికారం చేపదుతుందని జోష్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహారాజుల మురళి,పెద్ది శివయ్య,చేపూరి పోశెట్టి,ఉదేశ్, కమ్మరి వెంకటేశం,నరేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోచంపాడ్ సోషల్ వెల్ఫేర్ స్కూల్, పి.హెచ్.సీలను తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

అందిస్తున్న వైద్య సేవల తీరును గమనించారు. అందుబాటులో ఉన్న మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. వివిధ వార్డులను సందర్శించి రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను గమనించారు. బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తూ, మధుమేహం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణ, వాటి బారిన పడిన వారికి అందిస్తున్న చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల ఇంచార్జ్ జోనల్ ఆఫీసర్ పూర్ణచందర్, స్కూల్ ప్రిన్సిపాల్ గోదావరి, పీ.హెచ్.సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేశ్ తదతరులు ఉన్నారు.

## కొమురయ్య గెలుపు కాంగ్రెస్‌కు చెంప పెట్టు

(మొదటి పేజి తరువాయి)

ఏర్పడటానికి పునాది అవుతుందన్నారు. ఈ విజయంలో కష్టపడ్డ %భాఖా% సంఘ నాయకులకు, బిజెపి కాషాయ కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు మేధావులందరికి పాదాభివందనం తెలియజేసారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడి పని చేసి బిజెపిని గెలుపు దిశగా నడిపించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, %భాఖా% జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, కొండా ఆశన్న, రెంజర్ల నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండలాన్ని పర్యటక కేంద్రంగా మారుస్తాం

### - డిఆర్డిఎ పిడి సురేందర్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలాన్ని పర్యటక కేంద్రంగా తీర్చి దిద్దుతామని డిఆర్డిఎ పిడి సురేందర్ అన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని జోగినాథ్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయం వద్ద సొరంగ మార్గం గాలిగోపురం పరిశీలించారు. వీటి అభివృద్ధికి కృషిచేసి గ్రామాన్ని పర్యటక కేంద్రంగా మారుస్తామని పేర్కొన్నారు.అనంతరం పరుమల్ల గ్రామంలోని ఫిష్ పాండ్, క్యాటగిరి షెడ్, జెర్సీ ఆవులు పెంపకం పరిశీలించారు. మండల కేంద్రంలోని నాగన్న మెట్ల బావి పరిశీలించి ఆ ప్రాంతంలో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణం చేయాలని పెట్టిన చెట్లకు వాటరింగ్ చేయాలని సూచించారు.వీరి వెంట మండల అభివృద్ధి అధికారి నరేష్, ఏపీవో,ఇన్చార్జ్ ఈసి ముస్త్యాల పెద్ద రాజు,వివిధ శాఖల అధికారులు ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు లక్ష్మణ్ ఉన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కొనసాగిన మరమ్మతు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ ను ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లోనే పూర్తి స్థాయిలో సదుపాయాలు కలిగి ఉన్న గదుల్లో భద్రపర్చాలని, చెదలు నివారణ కోసం అవసరమైన చోట పెస్ట్ కంట్రోల్ చేయించాలని అధికారులను ఆదేశించారు. పనులను పక్కాగా జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజేందర్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



# రైతు సంక్షేమం కోసమే చివరి శ్వాస వరకు పనిచేస్తా

## -భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు కొండెల సాయి రెడ్డి




**సూర్య ఇంధూర్**

ఊహ తెలిసిన నాటి నుంచి రైతుల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్న నేను నా చివరి శ్వాస వరకు రైతు సంక్షేమం కోసమే పని చేస్తానని భారతీయ కిసాన్ సంఘ్ నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండల సాయిరెడ్డి వ్యాఖ్యానించారు. భారతీయ కిసాన్ సంఘ్ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నూతన జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన కొండల సాయి రెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని జిల్లా శాఖ ఆధ్వర్యంలో మారుతీ నగర్ లోని గణేష్ భవన్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయి రెడ్డి మాట్లాడుతూ కిసాన్ సంఘ్ లో సాధారణ కార్యకర్త స్థాయి నుంచి జాతీయ అధ్యక్షుడి స్థాయికి ఎదిగిన ఈ మొత్తం ప్రయాణం కేవలం వ్యవసాయం,రైతు మరియు వ్యవసాయ అనుబంధ వ్యవస్థలతోనే ముడి పడిపోయిందని తన జీవితం మొత్తంలో రైతు సంక్షేమ తప్ప వేరే లక్ష్యము ఏదీ లేదని తెలి పారు. జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని కానీ అదే సమయంలో దేశంలోనే అత్యంత శక్తివంతమైన రైతు సంస్థగా కిసాన్ సంఘ్ ను నిలబెట్టాల్సిన బాధ్యత తన మీద ఉందని అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రము మరియు నిజామాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలలో కమిటీలను ఏర్పాటు చేసి రైతాంగ సమస్యల గురించి పోరాటం చేయటమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భ ంగా ఆయన వ్యాఖ్యానించారు. సారంగాపూర్ చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా వెయ్యి మందికి ఉపాధి మరియు పంట మార్పిడి పద్ధతి ద్వారా వేలాది మంది రైతులకు ఉపాధి లభిస్తుందని అందుకోసమే ఆ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించటం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధపడతామని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని హామీ ఇచ్చినట్లుగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచారక్ నర్రా వెంకట శివకుమార్ మాట్లాడుతూ రైతు ద్వారానే సమాజంలో పరివర్తన సాధ్యమ వుతుందని భూమిని తల్లిగా భావించి పోషించేది రైతు మాత్రమే అని అందుకే రైతును భగవం తుడితో పోలుస్తారని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ ను నివారించడం ద్వారా భూమి యొక్క సాంద్రత ను కాపాడవచ్చని అంతేకాకుండా సేంద్రియ వ్యవసాయాన్ని వీలైనంత ఎక్కువమంది ప్రోత్స హించాలని రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఆ దిశగా దేశవ్యాప్తంగా ఉన్న నూతన ప్రయోగాలను సాయి రెడ్డి నేతృత్వం లోని కిసాన్ సంఘ కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. సమాజంలో ఎన్నో వృత్తులు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నాయని పరిస్థితులు, కాలము, ఆధునికత ఎన్ని వచ్చినా వ్యవసాయాన్ని విడిచి ప్రాణికోటి జీవించలేదు కాబట్టి ప్రతి ఒక్కరం వ్యవసాయాన్ని గౌరవించడంతోపాటు భూమిని కాపాడాల్సిన బాధ్యతను స్వీకరించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు.

సాయి రెడ్డి లాంటి వినమ్రత కలిగిన కార్యకర్తలు, సిద్ధాంతాన్ని నమ్ముకొని పనిచేసిన కారణంగా అంచలంచలుగా ఎదిగి జాతీయ అధ్యక్షుడు కావటం గర్వకారణం అని తెలిపారు, రైతాంగం యొక్క సమస్యలు మరియు వ్యవసాయంలో వస్తున్న మార్పులను ప్రకృతికి అనుకూలంగా అనుసంధానం చేసే ప్రక్రియను రైతులకు తెలియజేయాలని ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ అన్నదాతల యొక్క యశస్సును కాపాడాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో సభాధ్యక్షులు శ్రీ కె.నారయణ రెడ్డి , జోనల్ కార్యదర్శి , భారతీయ కిసాన్ సంఘ్ ,ముఖ్య అతిథి : శ్రీ కొండెల సాయ రెడ్డి , జాతీయ అధ్యక్షుడు, భారతీయ కిసాన్ సంఘ్ , విశిష్ఠ అతిథి : నార్రా వెంకట శివ కుమార్ ఇందూరు విభాగ్ ప్రచారక్, తెలంగాణ ప్రాంత సహ భౌద్దిక్ ప్రముఖ్ గౌరవ అతిథులు: స్వామి అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ( ADA) వినయ్ కుమార్ గారు, రైతు ఉత్పత్తి దారుల సంఘం రాష్ట్ర ఫెడరేషన్ డైరెక్టర్ డి. వాసుదేవరావు , రైతు ఉత్పత్తిదారుల సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం దశరథ్ రెడ్డి , నగర అధ్యక్షులు, భారతీయ కిసాన్ సంఘ్, వ్యవసాయ శాఖ అధికారులు, భారతీయ కిసాన్ సంఘ నాయకులు కార్యకర్తలు వివిధ వ్యవసాయ అనుబంధ సంఘాలు మరియు సహకార సంఘాల సభ్యులు ఆత్మీయులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం దృష్ట్యా అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**సూర్య బోధన్**

రాబోయే వేసవి కాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిరంతరాయ విద్యుత్ సరఫరా కొరకు, లో వోల్టేజ్ ఇబ్బందులు లేకుండా, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. దీనిని సాలూర మండల్ హెడ్ క్వార్టర్‌లో, పెటిక సంగం వద్ద, బోధన్ టౌన్ -2 సెక్షన్ పరిధిలో, సోమవారం 100 కే వి ఏ సామర్థ్యం కల ట్రాన్స్‌ఫా ర్మర్ అదనంగా బోధన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే. నగేష్ కుమార్ చేత చార్జ్ చేయబడిరది.అలాగే 3 వైర్‌ల నుండి మూడు ఫేస్‌ల 5 వైర్ ల ల్కెన్‌గా మార్పు చేశారు.కార్యక్రమంలో ఏ ఈ, బోధన్ టౌన్ 2 కళ్యాణ్, ఏ ఈ, బోధన్ టౌన్ -1 నాయిని కృష్ణ, విద్యుత్ సిబ్బంది, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలె జనార్ధన్, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వినియోగ దారులు పాల్గొన్నారు.పై 100 కే వి ఏ ట్రాన్స్ ఫార్మర్‌లు చార్జ్ చేయడం ద్వారా అన్ని కేటగిరీల వినియోగదారులకు లో వోల్టేజ్ సమస్యలు లేకుండా, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడానికి అవకాశముంటు ందన్నారు. పై ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసినందుకు సంబంధిత విద్యుత్ వినియోదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్టీ కుటుంబాలకు బిఆర్ఎస్ అండ: మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. మండలంలోని గుర్జకుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి సతీమణి సువర్ణ గత కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గ్రామానికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, సీనియర్ నాయకులు భూమిరెడ్డి, కందడి రమేష్ రెడ్డి, బోండ్ల రామచంద్రం, అందే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుర్రి గోపాల్, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

# మూడు కల్తీ కల్లు దుకాణాల సీజ్ నిమ్మకు నీరెత్తని కల్లు మూస్తదారులు

## - అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు సీజ్ చేసిన పోలీసులు

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

కల్తీ కల్లు విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు కల్లు ముస్తేదారులకు కొమ్ము కాస్తున్నారు. ఇటీవల విజయ క్రాంతి దినపత్రికలో కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు జోరు శీర్షికతో వచ్చిన కథనానికి కామారెడ్డి అడిషనల్ ఎస్పి చైతన్య రెడ్డి స్పందించారు. కామారెడ్డి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లు మూస్తే దారులను పిలిచి కల్లులో మత్తు పదార్థాలు అల్ఫోజూలం గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిపి ప్రజల ప్రాణాలతో చలగాటమాడవద్దని ముస్తేదారులకు హితవు పలికారు. కల్లు దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని 18 సంవత్సరాలలోపు బాలలకు కల్లు విక్రయించరాదని ఆమె పేర్కొన్నారు. నిబంధనలు వ్యతిరేకించి విక్రయాలు కొనసాగిస్తే కల్లు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులు కల్లు మూస్తేదారులతో కుమ్మక్కై కల్తీ కల్లు జోరుగా విక్రయిస్తున్నారు. మంగళవారం సాయంత్రం కల్తీకల్లు అమ్ముతుండ దంతో పాటు 18 సంవత్సరాలలోపు పిల్లలకు కల్లు సీసాలు విక్రయిస్తుండగా కొందరు గుర్తించి సెల్ఫోన్లో చిత్రీకరించి అడిషనల్ ఎస్పి చైతన్య రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన చైతన్య రెడ్డి పోలీస్ సిబ్బందిని సంఘటన స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. దేవునిపల్లిలోని మూడు కల్లు దుకాణాల్లో కల్తీ కళ్ళు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు చేయడంతో వెంటనే పోలీసులు మూడు క ల్లు దుకాణాలను సీజ్ చేశారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి భిక్కనూరు మండలం జంగంపల్లి రాజంపేట మండలం పొందుర్తి పాల్వంచ మండలంలోని భవానిపేట్ పల్వంచ కల్లు దుకాణాల్లో అల్ఫజోలం కల్పి కల్తీ కల్లు విక్రయిస్తున్నారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు.

## ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండలంలోని ర్యాగట్లపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి తొలి విడతలో 145 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇండ్లు నిర్మించుకునే వారికి వారి ఖాతాలలో విడుదలవారీగా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వివరించారు. కాగా తొలి రోజు ఐదు నూతన గృహా నిర్మాణాలకు ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## నేడే నిరుద్యోగులకు ఉద్యోగ మేళా

**సూర్య మోపాల్**




నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నేడు మంగళవారం 5,ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మధు సుదన్ రావు పెర్కన్నారు. ఇంటర్ బీ పార్మసి, ఎం, పార్మసి, డిగ్రీ, పసైన అభ్యర్థులు ఆర్యులని తెలిపారు. ఆసక్తి కలవారు శివాజీ నగర్ లోని ఉపాధి కల్పన కార్యాలయానికి ఉదయం 10.30గంటలకు హాజరు కావాలని పెర్కన్నారు. అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డ్, పదో తరగతి మెమో, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వెంట తీసుకోని కార్యాలయానికి రావాలని చేప్పారు.

## ఆశ ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

**సూర్య- బిక్కనూర్**



ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది కలసికట్టుగా సమన్వయంతో ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని మండల వైద్యాధికారి దివ్య సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 30 సంవత్సరాల పైబడిన వారికి బిపి, షుగర్, క్యాన్సర్ ఇతర రోగ నిర్ధారణ పరీక్షలను మరో 30 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. దీనికోసం ప్రతి ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, రోగ నిర్ధారణ పరీక్షల కోసం గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వైజర్ రాజమణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### -కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శోభారాణి

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభారాణి విద్యార్థులకు సూచిం చారు. ఆమె మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని బాలిక ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు 9 వ తరగతి విద్యార్థులు ఇచ్చిన వీడుకోలు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యం అనేది అమూల్యమైనదని,విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత స్థాయికి ఎదగలని అన్నారు.విద్యార్థులు చదువుకోవడం వలన ఉద్యోగ అవకాశాలతో పాటు,సొసైటీలో విలువలు పెంపొందుతాయన్నారు.తమకు విద్య నేర్పిన గురువులకు జన్మనిచ్చిన అమ్మానాన్నకి పేరు తెచ్చే విధంగా ఉన్నత చదువులు చదువుతామని విద్యార్థులు ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఇన్ని రోజులు విద్యా బోధనచేసి ఆదరించిన ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఆటలు,ఉపన్యాసంతో విద్యార్థులు వీడుకోలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీ సత్యనారాయణ, ఉపాధ్యా యులు అపర్ణ, నిర్మల,విశాల,శైలజా, సరస్వతి ,ప్రసన్న, సరిత, జ్యోతి, వరలక్ష్మి,సబితా,సుజాత,పుష్పలత విద్యార్థులు పాలొగొన్నారు.



# లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మాన కార్యక్రమము.

## - ఎస్ ఈ శ్రవణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 01**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో లైన్మెన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున కామారెడ్డి టౌన్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో కళాభారతి ఆడిటోరియంలో Unmanned, Artisans, JLM, ALM, LM, LI, SLI, FM లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీ నీల శ్రవణ్ కుమార్ గారు, డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్) ప్రభాకర్ గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ చైతన్య గారు హాజరయ్యారు. అలాగే



%ాజు%లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఈ వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,Unmanned, Artisans, JLM, ALM, LM, LI, SLI, FM లు సంస్థాభివృద్ధికి అందిస్తున్న అపరిమిత సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు అందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు అహర్నిశలు కష్టపడే ఈ కార్యదక్షుల సేవలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, లైన్మెన్‌లు తమ అనుభవాలను పంచుకుని, సంస్థ పురోగమించేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



# టోల్ ప్లాజా వద్ద రామేశ్వర్ పల్లి గ్రామస్తుల ఆందోళన

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులో 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద మంగళవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గ్రామానికి చెందిన రైతులు తమ పంట పొలాల నుండి కూరగాయలను వాహనాలలో తీసుకెళ్తుంటే వాటికి టోల్ కట్టాల్సిందేనని సిబ్బంది సూచించడంతో విషయాన్ని గ్రామ నాయకులకు రైతులు వివరించారు. విషయం తెలుసుకున్న గ్రామ అఖిలపక్ష నాయకులు టోల్ ప్లాజా వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా టోల్ ప్లాజా వద్ద ఉన్న అన్ని టోల్ గేట్లను మూసివేసి వాహనదారులను ఉచితంగా పంపించారు. సుమారు అరగంట పాటు ఆందోళన నిర్వహించడంతో టోల్ ప్లాజా మేనేజర్ ప్రకాష్ తప్పును సరిదిద్దుకుంటామని, లోకల్ వాహనదారులకు ఎలాంటి టోల్ వసూల్ చేయకుండా చర్యలు చేపడతామని సూచించడంతో నాయకులు వెనుతిరిగారు.

# రెవెన్యూ సమస్యలు పెండింగ్లో ఉండకుండా చూడాలి

**సూర్య- బిక్కనూర్**



రెవెన్యూ సమస్యలు పెండింగ్లో ఉండకుండా చూడాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సర్టిఫికెట్ల జారీ, ఇతర రెవెన్యూ సమస్యలపై రెవెన్యూ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, డిప్యూటీ ఎమ్మార్వో రోజా, రెవెన్యూ సిబ్బంది బాలయ్య తదితరులు ఉన్నారు

# మాడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనుల పరిశీలన

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టాలని, ఇండ్లు నిర్మాణ పనులు చేపట్టిన వారికి త్వర త్వరగా డబ్బులు బ్యాంకులో జమ చేయబడుతాయని వివరించారు. అదనపు కలెక్టర్ వెంట ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడి లీడర్ హసీన అరెస్ట్

**సూర్య,లింగంపేట్**



అంగన్వాడీలను అరెస్టు చేయడం హేయమైన చర్యని లింగంపేట్ అంగన్వాడీల లీడర్ హసీన ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించేందుకు చలో హైదరాబాద్ ప్రజాదర్బార్ కు వెల్లుతామని లింగంపేట్ పోలీసులు ఉదయం 6 గంటలకు ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# మండల కేంద్రంలో బిజెపి నాయకుల సంబరాలు..

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా బలపరిచిన అభ్యర్థి విజయం సాధించడంతో మిఠాయిలు పంచుతూ కామప్ప చౌరస్తాలో బాణాసంచా కాల్చుతు సంబరాలు చేసుకున్నారు.భాజపా నాయకులు మాట్లాడుతూ రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని రాబోవు ఎన్నికలలో భారీ మెజార్టీతో మోడీ నాయకత్వంలో అధికారం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగళ్ల సాయి కిరణ్, మండల నాయకులు బస్వరాజ్, బీరు గొండ, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి కాలనీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ క వినతిపత్రం ఇచ్చిన కాలనీవాసులు...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రెండవ వార్డ్ పరిధిలోని బీసీ కాలనీ వాసులు రెండో వార్డ్ ఐన తమ కాలని లో నెలకొన్న పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని ,వేసవికాలం దృష్ట్యా రాబోయే రోజుల్లో వార్డు పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కు , వినతి పత్రం సమర్పించారు , అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ మహేష్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు ఆయన వెంట మున్సిపల్ ఏఈ వినోద్ తో పాటు. కాలనీవాసులు , కుశలకంటి మహేష్, లింబ్యా నాయక్, సాయి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలి

## - లయన్స్ క్లబ్ సభ్యులు

**సూర్య బిచ్కుంద**

విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరాలని కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండల లయన్స్ క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. వీరి ఆధ్వర్యంలో మండలంలోని గుండెనెమ్లి గ్రామంలో మంగళవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల 40 విద్యార్థిని విదార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్ లను పెన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే కోరుకున్న లక్ష్యాన్ని ఎంచుకొని దాన్ని నేరవేర్చినప్పుడే మంచి జీవితం, భవిష్యత్తు ఏర్పడుతుందని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ సభ్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు మండల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజర్ జగదీష్, గ్రామ ప్రెసిడెంట్ రాంరెడ్డి, మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాకాంత్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన బీ ఆర్ఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**



రామారెడ్డి మండల కేంద్రంలో ఇసన్నాపల్లి రామారెడ్డి ఉభయ గ్రామాలలో కొలువైన దక్షిణ కాశీగా పిలువబడే శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారము నగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడి గేల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి మాజీ కాలభైరవ టెంపుల్ చైర్మన్ సతీష్ గుప్తా బి ఆర్ఎస్ రామారెడ్డి మండల మండల యువజన అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి కామారెడ్డి టౌన్ యువజన టిఆర్ఎస్ కార్యదర్శి గోవు కిరణ్ కుమార్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని పాఠశాల లతో విద్యార్థుల తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలి. డీ ఈ ఓ.

**సూర్య మోపాల్**



నిజమాబాద్ జిల్లా లోని కొన్ని ప్రయివేట్ పాఠశాలలు ఇలాంటి అనుమతులు లేకుండానే ప్రవేశాలు చేపట్టాయి విద్యా శాఖ నుంచి గుర్తింపు లేకుండానే ప్రవేశాలు చేపట్టడం పై విద్యార్థి సంఘాలు ఆందోళనలు తెలుపుతున్నాయి. 2025-26,విద్యా సంవత్సరానికి గాను ఇలాంటి అనుమతులు లేకుండానే ప్రవేశాలు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని డీ ఈ ఓ, అశోక్ కుమార్ తెలిపారు. అలాంటి పాఠశాలపై విద్యార్థుల తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రయివేట్ పాఠశాలలో తమ పిల్లలను చేర్చే ముందు మండల విద్యా శాఖ అధికారిని కలిసి ప్రభుత్వ గుర్తింపు ఉందా లేదో తెలుసుకోవాలన్నారు. అలాగే మండల విద్యా శాఖ అధికారులు గురింపు లేని పాఠశాలలను ఎటువంటి నోటీసులు లేకుండానే ముసివేయాలని ఆదేశాలు జారి చేశారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**సూర్య నాగిరెడ్డిపేట్**

మండలంలోని తాండూర్ గ్రామంలో గల రేణుక ఎల్లమ్మ బోనాలను మంగళవారం గౌడ సంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్థులందరూ కలిసి అమ్మవారికి బోనాల పండగను వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకపూజలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.గ్రామము సుభిక్షంగా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకున్నారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడం



అభినందనీయమని అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా రచనా, పీటీగా సంజయ్, అటెండర్ గా సాయిరాం, మిగతా విద్యార్థులు సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయ పాత్రను పోషించారు. దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. విద్యార్థులు అందరూ వారి జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా పదవ తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలిమెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు మరియు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరు ఉత్తమ మార్కులు సాధించి ఉత్తీర్ణులై , తల్లిదండ్రులకు, పాఠశాల పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,కవిత, అరవింద్, శ్రీనివాస్, అవినాష్, సురేష్, కన్నయ్య,రాము, సంగమేశ్వర్, శోభ, రవీందర్,పీటీ. సభాహత్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం ప్రతిష్ట స్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలంలోని ఆత్మకూరు గ్రామంలో రేణుక ఎల్లమ్మ దేవి నూతన ఆలయ నిర్మాణం చేసి మార్చి ఒకటి నుండి నాలుగో తేదీ వరకు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం మరియు కళ్యాణం మంగళవారం నాడు ఎల్లమ్మ తల్లికి బోనాల పండగ నిర్వహించగా అట్టి కార్యక్రమంలో మండలం మాజీ జెడ్పీటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి రేణుక ఎల్లమ్మ దేవి మాతకు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు.గ్రామంలో అందరూ కలిసికట్టుగా సహకరించి పనిచేసే ఆలయ నిర్మాణానికి కృషి చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇలాగే గ్రామంలో ప్రతి ఒక్కరు ఏదైనా కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వస్తే ఎంతో బాగుంటుందని అలాగే గ్రామం మరింత అభివృద్ధి చెల్లించుకోవచ్చునన్నారు.ప్రతి ఒక్కరు ఇలాగే కృషి చేయాలని ప్రతి ఒక్క ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాగౌడ్, రామగౌడ్,కృష్ణ గౌడ్,సతీష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## భార్య భర్తల కుటుంబ తగదాలతో ఉరివేసుకొని మృతి

**- కేసు నమోదు చేసుకుని పోలీసుల దర్యాప్తు...!**

**సూర్య ఎల్లారెడ్డి**



భార్య భర్తల కుటుంబ కలహాలతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్తే అక్రమ సంబంధమే భర్త చావుకు కారణమైన ఘటన ఎల్లారెడ్డి పట్టణంలో చోటు చేసుకుంది. ఎల్లారెడ్డి పట్టణంలో మంగళవారం స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మ్యాతరి, సతీష్ ( 42) అతనికి 17 సంవత్సరాల క్రితం గాంధారి మండలం గౌరారం గ్రామానికి చెందిన ఆనితతో పెళ్లయింది. వీరిద్దరికీ ఇద్దరు కుమారులు ఉన్నారు. సతీష్ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా పేదలకు అందించిన రెండు పడక గదుల ఇల్లు రావడంతో భార్య పిల్లలతో గృహప్రవేశం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నాడు. సతీష్ భార్య అనిత వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందనీ ఈ క్రమంలో మార్చి మూడో తేదీ రాత్రి సమయంలో భార్యాభర్తల మధ్య పెద్దగా తగాదా రావడంతో.. మనస్థాపానికి గురైన సతీష్, తన ఇంటి సమీపంలో ఉన్న కోళ్ల ఫారం ఆవరణలో ఉరివేసుకొని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు పోలీసులకు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం ఉదయం సతీష్ మృతదేహాన్ని గమనించిన కోళ్ల ఫారం యజమాని కుటుంబ సభ్యులకు, పోలీసులకు, సమాచారం అందించినట్లు తెలిపారు, దాంతో పోలీసులు డబల్ బెడ్ రూమ్ వద్ద ఉన్న కోళ్ల ఫారం వద్ద కు చేరుకొని శవాన్ని పోస్టుమార్టం కొరకు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు,

**తన కుమారుడీ చావు పై అనుమానాలను వ్యక్తం చేసిన తల్లి.**

తల్లి మ్యాతరి పద్మ తన కుమారుడి మృతిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ, పిల్లల బోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోనీ మైనార్టీ గురుకుల హాస్టల్ ను మంగళా వారం సందర్శించారు గురుకుల పాఠశాల లో విద్యార్థుల భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గారితో పాటు ఏఈ వినోద్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాద్యాయులు వాటర్ సప్లై సిబ్బంది శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

## మొండి బకాయిలకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

**-డిఆర్డిఓ పిడి సురేందర్**



**సూర్య,లింగంపేట్**

మొండి బకాయిలకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని డిఆర్డిఓ పిడి సురేందర్ సూచించారు. ఆయన మంగళవారం లింగంపేట్ కార్యాలయంలో ఆరు మండలాల ఐకెపి అధికారులకు ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ,శ్రీనిధి లోన్ మొండి బకాయిలకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమాలు జీవనోపాధి కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఏ మురళి కృష్ణ,డీపీఎంలు రవీందర్,కిరణ్, రాజేందర్,ఏపిఎం చామంతుల శ్రీనివాస్,వివిధ మండలాల ఏపీఎంలు ప్రసన్న రాణి, రామ్ నారాయణ గౌడ్, శ్రీనివాస్,మనోహర్,జగదీష్, సీసీలు గంగరాజు, శ్రీనిధి మేనేజర్ అమల,సౌజన్య, శ్రీనివాస్,ఆరు మండలాల సీసీలు పాల్గొన్నారు.

## గాజులపేట్ లో కత్తి తో కలకలం.

**సూర్య,మోపాల్ -**

నిజామాబాద్ నగరంలోని గాజులపేట లో మంగళవారం కత్తి పోట్లు ఘటన కలకాలం సృష్టించింది. నాయి బ్రాహ్మన సంఘం సమావేశం లో ఇరు ఉరి మధ్యన ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమములో గంగాధర్ అనే వ్యక్తి పై సంతోష్ అనే వ్యక్తి కత్తి తో దాడి చేసాడు. సమాసారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గంగాధర్ ను అస్పత్రికి తరలించారు, అనంతరం సంతోష్ అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కి పడ్డారు.



## బిజెపి విజయం పై ఎల్లారెడ్డి లో నాయకులు కార్య కర్తల సంబరాలు...!

**సూర్య ఎల్లారెడ్డి**

బిజెపి సాధించిన విజయం పై మంగళా వారం సాయంత్రం బిజెపి నాయకులు కార్యకర్తలు ,బి జై వై యం నాయకులు ,ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు మరియు ఉపాధ్యాయులకు వందనం కార్యక్రమం చేపట్టి టపాసులు కాల్చి .మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర, జిల్లా, పట్టణ మండల,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు యువమోర్చలు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో ఘనంగా వైల్డ్ లైఫ్ డే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో, వృక్షశాస్త్ర విభాగం మరియు ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో లివైల్డ్ లైఫ్ డేలి (మార్చ్ 3) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ వన్యజీవులకు సంబంధించిన ఫోటోలు మరియు సమాచారాన్ని తెలియజేసే పోస్టర్లను విద్యార్థులు దీపిక, సానియా, నవ్య శ్రీ, సమన్విత, సిరి, పూజ, శశి కుమార్, సాత్విక, అనిల్ కుమార్, శ్రీ శ్రేయ, శ్రావణి, ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఇండియన్ ఎలిఫెంట్, పంగోలిన్, రైనోసారస్, పోలార్ బేర్, రాబిట్, స్నో లేపర్డ్ వంటి అనేక వన్యజీవుల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ అంతరించిపోతున్న వన్య జీవులను కాపాడుకోవాలని జీవావరణ వ్యవస్థని రక్షించాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్, టి. దినకర్ వృక్షశాస్త్ర ఆచార్యులు బి. శ్రీవల్లి, డాక్టర్ జే. శ్రీలత, డాక్టర్ యూ. స్వాతి మరియు ఫారెస్ట్ అధ్యాపకులు వెన్నెల వర్షిని, రమణ, హిందీ ఆచార్యులు డాక్టర్. శ్రీనివాస్ రావు గారు, బిఎఫ్సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు కల్తీ కల్లు దుకాణాల సీజ్ నిమ్మకు నీరెత్తని కల్లు మూస్తదారులు

**- అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు సీజ్ చేసిన పోలీసులు**

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

కల్తీ కల్లు విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు కల్లు ముస్తేదారులకు కొమ్ము కాస్తున్నారు. ఇటీవల విజయ క్రాంతి దినపత్రికలో కామారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు జోరు శీర్షికతో వచ్చిన కథనానికి కామారెడ్డి అడిషనల్ ఎస్పి చైతన్య రెడ్డి స్పందించారు. కామారెడ్డి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లు మూస్తే దారులను పిలిచి కల్లులో మత్తు పదార్థాలు అల్ఫోజూలం గంజాయి వంటి మత్తు పదార్థాలు కలిపి ప్రజల ప్రాణాలతో చలగాటమాడవద్దని ముస్తేదారులకు హితవు పలికారు. కల్లు దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని 18 సంవత్సరాలలోపు బాలలకు కల్లు విక్రయించరాదని ఆమె పేర్కొన్నారు. నిబంధనలు వ్యతిరేకించి విక్రయాలు కొనసాగిస్తే కల్లు దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులు కల్లు మూస్తేదారులతో కుమ్మక్కై కల్తీ కల్లు జోరుగా విక్రయిస్తున్నారు. మంగళవారం సాయంత్రం కల్తీకల్లు అమ్ముతుండ దంతో పాటు 18 సంవత్సరాలలోపు పిల్లలకు కల్లు సీసాలు విక్రయిస్తుండగా కొందరు గుర్తించి సెల్ఫోన్లో చిత్రీకరించి అడిషనల్ ఎస్పి చైతన్య రెడ్డికి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన చైతన్య రెడ్డి పోలీస్ సిబ్బందిని సంఘటన స్థలానికి వెళ్లాలని ఆదేశించారు. దేవునిపల్లిలోని మూడు కల్లు దుకాణాల్లో కల్తీ కళ్ళు విక్రయిస్తున్నారని ఫిర్యాదులు చేయడంతో వెంటనే పోలీసులు మూడు క ల్లు దుకాణాలను సీజ్ చేశారు. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి భిక్కనూరు మండలం జంగంపల్లి రాజంపేట మండలం పొందుర్తి పాల్వంచ మండలంలోని భవానిపేట్ పల్వంచ కల్లు దుకాణాల్లో అల్ఫజోలం కల్పి కల్తీ కల్లు విక్రయిస్తున్నారని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు.